ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ

ప్రజాశక్తి - రావులపాలెం

స్థానిక టిడిపి క్యాంపు కార్యాలయంలో ఎంఎల్ఎ బండారు సత్యానందరావు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను మంగళవారం పంపిణీ చేశారు. చెక్కులు మంజూరు చేసిన ముఖ్యమంతి చంద్రబాబుకు ఎంఎల్ఎ ధన్యవాదాలు తెలియజేశారు. ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులకు సంబంధించి రూ.43,23,943లను 58 మందికి ఎంఎల్ఎ అందజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కూటమి నాయకులు పాల్గొన్నారు.

పంపిణీ చేస్తున్న ఎంఎల్ఎ బండారు సత్యానందరావు

అకాల వర్షాలతో రైతుల్లో ఆందోళన

నిలిచిపోయిన వరి కోతలు

ప్రజాశక్తి - రామచంద్రపురం

వాయువ్య మధ్య బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో కురుస్తున్న వర్షాలతో రైతులతో ఆందోళన చెందుతారు. దీంతో వర్షాలకు దాళ్వా వరి కోతలు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. గత ఐదు నెలలుగా రైతులు కష్టపడి పండించిన పంట పూర్తిగా పండి చేతికందే సమయంలో కురుస్తున్న అకాల వర్షాలకు కె.గంగవరం, రామచంద్రపురం, కాజులూరు మండలాల లోని పలు పంటచేలు నేలకొరిగాయి. దీంతోపాటు మరి కొన్ని వరి చేలలో వర్షం నీరు చేరి పంట నీట మునిగింది. మూడు మండలాల్లోనూ సుమారు 45,000 ఎకరాలు వరి పంట సాగు అవుతుంది. ఈ నేపథ్యంలో గతవారం వరి కోతలు ప్రారంభమయ్యాయి. 20 శాతం వరి కోతలు మాత్రమే పూర్తయిన నేపథ్యంలో ఆదివారం నుండి కురుస్తున్న అకాల వర్షాలు పొలం పనులకు బ్రేక్ వేసింది. దీంతోపాటుగా మరో మూడు రోజులు పాటు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ ప్రకటించడంతో రైతులు కలవరపాటు కు గురవుతున్నారు. ఆరుగాలం కష్టించి పండించిన పంట చేతికి అందుతుందో లేదోనని ఆందోళన చెందుతున్నారు. సాధారణంగా తొలకరి కంటే రైతులు దాల్వా వరిచేలకు పెట్టుబడులు అధికంగా పెడతారు. ఎరువుల ధరలు, పురుగుమందుల ధరలు, కూలి రేట్లు విపరీతంగా పెరిగిన నేపథ్యంలో పండించిన పంట చేతికి రాకపోతే తీవ్ర నష్టాలు ఎదుర్కోవాల్సి వస్తుందని రైతులు మదన పడుతున్నారు. ఈ వర్షాలు ఎప్పుడో తగ్గుతాయి పంట చేతికి ఎప్పుడు వస్తుందోనని రైతన్నలు ఎదురుచూస్తున్నారు. **ఆలమూరు:** మండల పరిధి 18 గ్రామాల్లో మంగళవారం మధ్యాహ్నం నుంచి ఒక్కసారిగా ఆకాశం మేఘావతమై భారీ గాలులతో కూడిన అకాల వర్షం రావడంతో రైతులతో పాటుగా విద్యుత్ శాఖకు అపార నష్టం వాటిల్లింది. ముఖ్యంగా అరటి, వరి, మామిడి, పూల తోటల రైతులకు భారీ ఎత్తున నష్టం వాటిల్లింది. ప్రస్తుతం అరటి చెట్లు ఈనిక దశలో ఉన్నాయని, భారీ గాలులు వేయడంతో అరటి చెట్లు మధ్యలో విరిగిపోయాయని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే కోత దశలో ఉన్న వరి భారీ గాలులకు నేలను అంటడంతో వరి రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. అలాగే విద్యుత్ శాఖకు చెందిన పలు స్తంభాలు విరిగిపోవడంతో లంక గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. అలాగే పలు కొబ్బరి, తాటి చెట్లు ఇళ్లపై పడటంతో పెంకుటిల్లకు నష్టం వాటిలినట్లు ఆయా యజమానులు వెల్లడించారు. లంక గ్రామాల్లో విద్యుత్తును పునరుద్ధించేందుకు కూటమి నాయకులు విద్యుత్ శాఖకు తమ సహాయ సహకారాలు అందిస్తున్నారు. అలాగే లంక గ్రామాల్లో విస్తరిస్తున్న నర్సరీలకు సుడిగాలులతో భారీ వర్షం వలన అపార నష్టం వాటిలినట్లు నర్సరీ యజమానులు వెల్లడించారు.

రామచంద్రపురం మండలం వేగాయమ్మపేట వద్ద అకాల వర్షాలతో నేలకొరిగిన వరి చేలు

కె.గంగవరంలో రోడ్డుపై ధాన్యం ఆరబెట్టుకుంటున్న రైతులు

మరో 3 రోజులు వరి కోతలు కోయవద్దు

అకాల వర్షాలకు రైతులు మరో మూడు రోజుల పాటు వరికోతలు చేయవద్దని మండల వ్యవసాయ అధికారి బలుసు రవి, ఎడిఎ రంగారావులు ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే కోత కోసిన ధాన్యం సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. మరో మూడు రోజులు వర్షం కురిసే అవకాశం ఉందని రైతులెవ్వరూ వరి కోతలు కోయవద్దన్నారు. ఇప్పటికే కోసిన ధాన్యం అరబెట్టుకుని సురక్షిత ప్రాంతంలో నిల్వ చేసుకోవాలని వివరించారు. మండలం లో అన్ని కొనుగోలు కేంద్రాలలో ధాన్యం కొనుగోలు ప్రారంభించామని రైతులు స్థానిక రైతు సేవా కేంద్రం, ధాన్యం కొనుగోలు కేంద్రం లో అమ్మకం కోసం నమోదు చేసుకోవాలని సూచించారు. ఎవరికైనా ధాన్యం తడిసిన చోట 5 శాతం ఉప్పు ద్రావణం పిచికారీ చేసినచో మొలక రాకుండా నివారించు కోవచ్చని తెలియజేశారు. రైతులందరూ వేసవి పంట తప్పనిసరిగా వేసుకోవాలన్నారు. అపరాలు విత్తనాలు పిల్లిపెసర, జనుము, జీలుగ నవధాన్యాలు విత్తనాలు అందుబాటులో ఉన్నాయనివివరించారు. దీంతోపాటుగా మండలంలో పలు ప్రాంతాలను వ్యవసాయ అధికారులు మంగళవారం పరిశీలించారు.

కౌలు రైతులకు మరింత నష్టం

ప్రస్తుతం చూస్తున్న అకాల వర్షాలు వల్ల కౌలు రైతులకు నష్టం వాటిల్ల ప్రమాదం ఉంది.. ఇప్పటికే పెట్టుబడులు అధికంగా పెట్టమని మరో వారం రోజులు వర్షాలు కురిస్తే చేతికి అందే పంట నేలపాలు అవుతుంది. ప్రస్తుతం వాతావరణం రైతులకు అనుకూలంగా లేదని మరో 10 రోజులు అనుకూలిస్తే రైతులంతా పంటలు ఇంటికి తెచ్చుకునే అవకాశం ఉంది.

-దొంగ మీరయ్య కౌలు రైతు, రాళ్లగుంట

ఆలమూరు మండలంల మడికిలో గాలివానకు విరిగిన అరటి తోట

ఆక్వా చెరువుల అక్రమ తవ్వకాలు ఆపాలి

ప్రజాశక్తి - కాట్రేనికోన

కందికుప్ప శివారు మిలటరీపేట నవబుద్ధ గ్రామాన్ని ఆనుకొని ఉన్న పొలాలను ఆక్వా చెరువులుగా అక్రమంగా తవ్వాలనే ఆలోచనలను భూస్వాములు విరమించుకోవాలని సిపిఎం జిల్లా నాయకులు జి.దుర్గాప్రసాద్ పేర్కొన్నారు. ఇటీవల కాలంలో గ్రామాన్ని ఆనుకుని భూస్వామి తమ పొలాలను ఆక్వా చెరువులుగా తవ్వేందుకు సిద్ధపడటంతో గ్రామస్తులు పనులను అడ్డగించి కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. దీంతో సిపిఎంనాయకులు గ్రామస్తులతో కలిసి మంగళవారం పొలాలను పరిశీలించారు. ఇప్పటికే చుట్టూ అక్రమ ఆక్వా చెరువులు సాగు చేస్తుండటంతో నిద్రలేని రాత్రులు గడుపుతున్నామని, జనరేటర్ సౌండ్స్‌తో పాటు వ్యాధులు వ్యాప్తి చెందడంతో అనేక ఇబ్బందులకు గురవుతున్నామని గ్రామస్తులు తమ ఆవేదనను వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు ఆక్వా చెరువుల అక్రమతవ్వకానికి మంజూరు చేసిన అనుమతులను రద్దుచేసి ప్రజల ఆరోగ్యాలను కాపాడాలని దుర్గాప్రసాద్ కోరారు. లేనియెడల గ్రామ ప్రజలను ఐక్యం చేసి పోరాటాన్ని ఉధతం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు విత్తనాల రాంబాబు, విప్పర్తి మోహన్ రావు, గ్రామ ప్రజలు కాశి ఆనంద్, కాశి రమేష్ పాల్గొన్నారు.

భూములను పరిశీలిస్తున్న సిపిఎం నాయకులు దుర్గాప్రసాద్

వృత్తి విద్యపై ఆసక్తి పెంచుకోవాలి

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

వృత్తి విద్యా నైపుణ్యం పట్ల విద్యార్థులంతా ఆసక్తి పెంచుకోవాలని జిల్లా బాలికా విద్య అభివృద్ధి అధికారి ఎంకె.భీమారావు అన్నారు. మండలం మాచర జెడ్‌పి ఉన్నత పాఠశాలలో వృత్తి విద్యా కోర్సుల్లో భాగంగా మంగళవారం పదవ తరగతి విద్యార్థులకు నిర్వహించిన ఇంటర్న్ షిప్ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గతనెల 29 న నిర్వహించిన వృత్తి విద్యా పరీక్షకు పదవ తర గతి విద్యార్థులు హాజరయ్యారని, వీరికి పాఠశాల లోని వత్తి విద్యా శిక్షకులు టి.లలిత, ఎస్.శ్రీనుబాబుల పర్యవేక్షణలో 12 రోజులపాటు ఇంటర్న్‌షిప్ కార్యక్ర మాన్ని నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం.రమాదేవి, కోనసీమ జిల్లా వృత్తి విద్యా కోఆర్డినేటర్ కె.రమేష్, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు, పాల్గొన్నారు.

మగ్గం పనులనుపరిశీలిస్తున్న మాచర పాఠశాల విద్యార్థులు

17న విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి- మామిడికుదురు

మగటపల్లి 11కెవి లైన్ సబ్ స్టేషన్ పరిధిలో టీ కటింగ్ నేపథ్యంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని అమలాపురం ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ కె రాంబాబు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు ఈ నెల 17 ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు మగటపల్లి సబ్ స్టేషన్ పరిధిలోగల గల గోగున్నమఠం, మగటపల్లి, కొమరాడ, ఈదరాడ, ఆదుర్రు, లూటుకుర్రు, మాకన్నపాలెం గ్రామాలకు సరఫరా నిలిపివేస్తారని అన్నారు. నగరం సబ్‌స్టేషన్ పరిధిలోని పాశర్లపూడి, పాసర్లపూడి బాడవ, బి.దొడ్డవరం, పెదపట్నం లంక, మామిడి కుదురు, నగరం, మొగలికుదురు, తాటిపాక, పెదపట్నం,పెదపట్నం అగ్రహారం, అప్పనపల్లి గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తారన్నారు.

అందజేస్తున్న ఎస్‌బిఐ అధికారులు

హాస్టల్ విద్యార్థులకు నిత్యావసరాలు, ఫ్యాన్ల పంపిణీ

ప్రజాశక్తి - అమలాపురం

అంబేద్కర్ జయంతి పురస్కరించుకొని పట్టణంలో ఉన్న సాంఘిక సంక్షేమ శాఖ బాలికల హాస్టల్లో విద్యార్థులకు భారతీయ స్టేట్ బ్యాంకు రీజినల్ కార్యాలయం వారు సిఎస్ఆర్ యాక్టివిటీలో భాగంగా మంగళవారం హాస్టల్ విద్యార్థులకు వేసవిని దృష్టిలో ఉంచుకుని సీలింగ్ ఫ్యాన్స్, నిత్యావసర వస్తువులను ఎస్‌బిఐ రీజినల్ మేనేజర్ ఎంవివిఎమ్.కృష్ణ చేతులమీదుగా పంపిణీచేశారు. అనంతరం కృష్ణ మాట్లాడు తూ ఎస్‌బిఐ తరపున తమవంతు సహకార ంగా ఫ్యాన్లు, వాటితో పాటు నిత్యావసరాలను పిల్లలకు అందించామ న్నారు. కార్యక్రమంలో ఎస్బిఐ డిప్యూటీ మేనే జర్ సందీప్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

నేడు 'ఆలమూరు' మండల సమావేశం

ప్రజాశక్తి - ఆలమూరు

ఆలమూరు మండల సర్వసభ్య సమావేశం ఈనెల 16న బుధవారం ఎంపిపి తోరాటి లక్ష్మణరావు అధ్యక్షతన నిర్వహిస్తు న్నట్లు ఎంపిడిఒ ఎ.రాజు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందుకు మండల పరిధి ప్రజా ప్రతినిధులు, అధికారులు హాజరు కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

కార్టూ'నిజం'



రుణాలకు ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ

ప్రజాశక్తి-మామిడికుదురు

ఎస్‌సి కార్పొరేషన్ ద్వారా రుణాలు మంజూరుకు అర్హులైన షెడ్యూల్ కులాల వారు మే 10వ తేదీ లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ఎంపిడిఒ కె.వెంకటేశ్వరరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా దారిద్ర్యరేఖకు దిగువనున్న (బిపిఎల్) అభ్యర్థులు, స్వయం ఉపాధి పథకాల ద్వారా నిర్దేశించిన లక్ష్యం ద్వారా బ్యాంకు లోను, ప్రభుత్వ సబ్సిడీ తో ఆర్థిక సహాయం మంజూరుకోసం దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. పై అర్హతలను లబ్ధిదారులు నేరుగా వారి రేషన్ కార్డు, ధార్ కార్డు,ాస్ పోర్టు సైజ్ ఫోటో మొబైల్ ఫోను, నెంబర్‌తో మీ సేవా కేంద్రాల వద్దగాని, గ్రామ సచివాలయం ద్వారా తీసుకున్న కుల ధ్రువీకరణపత్రం, విద్యార్హతలు పథకం మంజూరునకు కావలసిన అనుభవంతదితర సర్టిఫికట్లతో దగ్గరలో ఉన్న నెట్ సెంటర్ వద్ద గాని, గ్రామ సచివాలయం ద్వారాగాని వచ్చే నెల 10వ తేదీలో గా దరఖాస్తు చేసుకోవాలని ఎంపిడిఒ తెలిపారు. **కపిలేశ్వరపురం:** ఎస్‌సి కార్పొరేషన్ ద్వారా రుణాలు మంజూరుకు అర్హులైన షెడ్యూల్ కులాల వారు మే 10వ తేదీ లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ఎంపిడిఒ కె.రత్నకుమారి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా దారిద్ర్యరేఖకు దిగువనున్న (బిపిఎల్) అభ్యర్థులు, స్వయం ఉపాధి పథకాల ద్వారా నిర్దేశించిన లక్ష్యం ద్వారా బ్యాంకు లోను, ప్రభుత్వ సబ్సిడీ తో ఆర్థిక సహాయం మంజూరు కై దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. పై అర్హతలను లబ్ధిదారులు నేరుగా వారి రేషన్ కార్డు, ఆధార్ కార్డు,పాస్ పోర్టు సైజ్ ఫోటో మొబైల్ ఫోనునెంబర్ తో మీ సేవా కేంద్రాల వద్దగాని, గ్రామ సచివాలయం ద్వారా తీసుకున్న కుల ధ్రువీకరణపత్రం, విద్యార్హతలు, పథకము మంజూరునకు కావలసిన అనుభవం, తదితర సర్టిఫికట్లతో దగ్గరలో ఉన్న నెట్ సెంటర్ వద్ద గాని, గ్రామ సచివాలయం ద్వారాగాని వచ్చే నెల 10వ తేదీలో గా దరఖాస్తు చేసుకోవాలని ఎంపిడిఒ తెలిపారు.

ప్రకృతి వ్యవసాయంతో భూసారం పెంపు

ప్రజాశక్తి - మామిడికుదురు

ప్రకృతి వ్యవసాయంతోనే భూసారం పెరుగుతుందని సర్పంచ్ చుట్టగుల్ల లక్ష్మి తెలిపారు ఈదరాడలో మంగళవారం ప్రకృతి వ్యవసాయంపై పంచాయతీ కార్యాలయంలో అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ 30 రకాల విత్తనాలు చల్లుకుని భూసారం పెంచుకుంటే భూమి గుల్ల భారి సారవంతమవుతుందన్నారు. భూమిలో ఉండే బ్యాక్టీరియా సజీవంగా ఉండి సమతుల్యత దెబ్బ తినకుండా ఉంటుందని సూచించారు అనంతరం ప్రకృతి వ్యవసాయం ప్రాధాన్యత వివరిస్తూ అవగాహనా ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో అడిషనల్ డిపిఎం కె. సత్యనారాయణ, రైతులు కుసుమ శ్రీధర్, ఎరుబండి లక్ష్మయ్య, కుడుపూడి జానకి, చెల్లిబోయిన రాధ, కుసుమ పద్మ, సచివాలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

ఈదరాడలో ప్రకతి వ్యవసాయంపై అవగాహనా ర్యాలీ

ఇంటర్ విద్యార్థిని రమ్యశ్రీకి పలువురి అభినందన

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

ఎన్.కొత్తపల్లి నల్లా వారి పేట కి చెందిన ఇంటర్మీడియట్ విద్యార్థిని గోసంగి రమ్యశ్రీ ఇటీవల విడుదలైన ఫలితాల్లో ఎంపిసి గ్రూపులో 1000 మార్కులకు 971 మార్కులు సాధించింది. ఈ నేపథ్యంలో రమ్యశ్రీ ని ఆమె ఇంటి వద్ద మంగళవారం మాల జెఏసి కన్వీనర్ కుంచే బాబులు ఆధ్వర్యంలో నాయకులు ఘనంగా సత్కరించారు. రమ్యశ్రీ తల్లిదండ్రులు సురేష్ సునీత దంపతులకు అభినందనలు తెలిపారు. అభినందనలు తెలిపిన వారిలో వెలుగు ఎపిఎం, అయితాబత్తుల సురేంద్ర, మాల జెఏసి నాయకులు దేవరపల్లి వెంకటేశ్వరరావు, గిడ్ల రమేష్, దేవరపల్లి రాంబాబు, వస్కా మల్లేశ్వరరావు, పండు అంబేద్కర్, జనిపెల్ల సంపత్ కుమార్ దోనిపాటి రాంబాబు, పరమట మురళి, జనిపెల్ల శివాజీ, ముత్తాబత్తుల వెంకటరమణ, పోతురాజు రమేష్, నల్లా వెంకన్న బాబు తదితరులు పాల్గొన్నారు.


రమ్యశ్రీని సత్కరిస్తున్న జెఏసి నాయకులు తదితరులు

రెడ్డిపల్లిలో నవోదయం -2.0

ప్రజాశక్తి - అమలాపురం రూరల్

నాటు సారా నిర్మూలనకై ప్రజల్లో చైతన్యం కల్పించేందుకు నవోదయ 2.0 కార్యక్రమం లో భాగంగా ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం రెడ్డిపల్లిలో బుర్రకథ కళా ప్రదర్శన నిర్వహించారు. నాటుసారా తయారు చేయుట, అమ్ముట,త్రాగుట వలన కలిగే నష్టాలను వివరిస్తూ ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖ అమలాపురం వారి ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ కరాటం ప్రసన్న ప్రవీణ్, సచివాలయ సిబ్బంది,అమలాపురం ప్రొబిషన్, ఎక్సైజ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అవగాహన కల్పిస్తున్న అధికారులు, బుర్రకథ కళాకారులు

మత్తు పదార్థాలకు బానిస కావొద్దు

ప్రజాశక్తి - రాజోలు

యువత గంజాయి, డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలకు బానిస కావొద్దని రాజోలు ఎంఎల్ఎ దేవ వరప్రసాద్ సూచించారు. మంగళవారం మలికిపురం మండలం లక్కవరం ఎంజి గార్డెన్స్ నందు పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అవగాహన సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంఎల్ఎ దేవ వరప్రసాద్ మాట్లాడారు. రాజోలు నియోజకవర్గంలో యువ త గంజాయి కి బానిసలు అవుతున్నారని తెలిపారు. తల్లిదండ్రులు ఉపాధి నిమిత్తం గల్ఫ్ దేశాలకి వెళ ్ంటే పిల్లల మీద నియంత్రణ కొరవడి ఇలాంటి చెడు వ్యసనాలకు బానిసలు అవుతున్నారు అని అన్నారు. తల్లిదండ్రులు పిల్లల నడవడిక మీద శ్రద్ధ వహించి వారిని సరైన మార్గం లో నడిపించాలి అని అన్నారు. పోలీసు శాఖ కూడా ఈ గంజాయి వ్యవ హారం లో నిర్లక్ష్యం చూపించవద్దని నైట్ పెట్రోలింగ్ చేసి ఎక్కడైనా గంజాయి తాగుతున్నట్టు కానీ సరఫరా చేస్తున్నట్టే తెలిస్తే కఠిన చర్యలు తీసుకోవా లని ఆదేశించారు. అమ్మాయిలు కూడా పోలీస్ శాఖ వారి శక్తి యాప్ ఉపయోగించుకొని ప్రమాదాల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కొత్తపేట డిఎస్‌పి ఎస్.మురళీ మోహన్ మాట్లాడుతూ గంజాయి నిర్మూలనపై అవగాహన కల్పించారు. ప్రస్తుతం యువత మత్తుకు బానిసై అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో కూడా గంజాయి విక్రయాలు పెరిగాయని, వాటిని నివారించేందుకు క్షేత్రస్థాయి నుంచి పోలీసు వ్యవస్థను పటిష్ఠం చేస్తున్నామన్నారు.ప్రపంచంతో పోటీపడుతున్న ఆధునిక కాలంలో యువత మత్తుకు బానిసై జీవితాలను నాశనం చేసుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజోలు సిఐ నరేష్ కుమార్, డెల్టా ఛైర్మన్ గుబ్బల శ్రీనివాస్, జనసేన రాష్ట్ర నాయకులు దిరిశాల బాలాజీ, ఎంపిడిఒలు, ఎన్‌డిఎ కూటమి నాయకులు, మహిళా పోలీసులు, నర్సింగ్ విద్యార్థులు, ఆశా వర్కర్లు, డ్వాక్రా యాని మేటర్లు, అంగన్‌వాడీలు వర్కర్స్, కాలేజీ విద్యార్థినిలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న రాజోలు ఎంఎల్ఎ దేవ వరప్రసాద్

వైసిపి జిల్లా అధ్యక్షుడు జగ్గిరెడ్డికి అభినందన

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

జిల్లాకు వైసిపి అధ్యక్షుడిగా మాజీ ఎంఎల్ఎ చిర్ల జగ్గిరెడ్డి నియమితులయ్యారు. ఈ సందర్భంగా జిల్లా వైసిపి అధ్యక్షుడు జగ్గిరెడ్డి కి అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గ సీనియర్ వైసిపి నాయకుడు గుడ్ సీడ్ ఫౌండేషన్ ఫౌండర్ కుంచే రమణారావు అభినందనలు తెలిపారు. మంగళవారం గోపాలపురంలోని జగ్గిరెడ్డి స్వగృహం లో జగ్గిరెడ్డికి రమణారావు దుశ్శాలువా కప్పి గజమాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. జగ్గిరెడ్డి నాయకత్వంలో జిల్లాలో వైసిపి మరింత బలోపేతం అవుతుందన్న ఆశాభావాన్ని రమణా రావు వ్యక్తం చేశారు. జగ్గిరెడ్డిని అభినం దించిన వారిలో భీమనపల్లి సర్పంచ్ పెయ్యల రాజ్ కుమార్, వైసిపి నాయకులు ఊటాల రామాంజ నేయులు, నేలపూడి సుగంధ కుమార్, జొన్నాడ చిన్ని, పందిరి సుబ్బరాజు, సాకా సూరి బాబు, గంటా లక్ష్మీప్రసాద్, నేరేడుమిల్లి శ్రీను, కంచర్ల జాన్సన్, పరమట రాజేష్, బుడితి మణి కంఠ, ముత్తాబత్తుల గణేష్ తదితరులు పాల్గొన్నారు.


వైసిపి జిల్లా అధ్యక్షుడు జగ్గిరెడ్డిని సత్కరిస్తున్న రమణారావు

వైసిపికి పూర్వ వైభవం తీసుకువచ్చేందుకు కృషి

పదవులను సద్వినియోగం చేసుకుని వైసిపికి పూర్వవైభవాన్ని తీసుకువచ్చేందుకు కలిసికట్టుగా కృషి చేస్తున్నట్టు ఎంపిపి దంగేటి వీర అత్యత జానకి తెలిపారు. ఉప్పలగుప్తంలో మంగళవారం వైసిపి మండల అధ్యక్షుడు బద్రి బాబ్జి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎంపిపి అచ్యుత జానకి మాట్లాడారు. ముందుగా మాజీ సిఎం, పార్టీ అధినేత వైఎస్.జగన్ మాజీ ఎంఎల్ఎ చిర్ల జగ్గిరెడ్డిని వైసిపి జిల్లా అధ్యక్షునిగా, అమలాపురం పార్లమెంటు నియోజకవర్గ కోఆర్డినేటర్ గా మాజీ మంత్రి పినిపే విశ్వరూప్, అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గ కో-ఆర్డినేటర్‌గా డాక్టర్ పినిపే శ్రీకాంత్ లను నియమించినందుకు, పిఎసిలో ఎంఎల్ సి తోట త్రిమూర్తులు, మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభంకు సముచిత స్థానం కల్పించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి పేద ప్రజల సంక్షేమాన్ని పక్కన పెట్టి కక్ష సాధింపు చర్యలే పాలనగా సాగిస్తున్నారని విమర్శించారు. సమావేశంలో వైసిపి రాష్ట్ర కార్యదర్శి దంగేటి రాంబాబు, మండల కార్యదర్శి పినిపే జయరాజ్, సర్పంచ్ యర్రంశెట్టి రామచంద్ర రావు, ఉప సర్పంచ్ మోకా శ్రీను, వైసిపి గ్రామ కమిటీ అధ్యక్షుడు సలాది సతీష్, ఊటాల రామాంజనేయులు, చప్పిడి దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

'నూకాంబిక'ను సన్నిధిలో చిర్ల

ఆలమూరు: మండలంలోని చింతలూరు శ్రీనూకాంబిక అమ్మవారి సన్నిధికి వైసిపి జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి పార్టీ శ్రేణులతో మంగళవారం కలిసి దర్శించుకున్నారు. అలాగే ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి తోరాటి లక్ష్మణరావు, వైసిపి మండల కన్వీనర్ తమ్మన శ్రీనివాస్, నేతలు నామాల శ్రీనివాస్, తోరాటి రాంబాబు, నెక్కంటి బుజ్జి, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


సర్పంచ్ ఊర్మిళదేవి,సతీష్ దంపతులకు సత్కారం

రోడ్డు నిర్మాణంపై గ్రామస్తుల హర్షం

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

దశాబ్దాల కాలం నుంచి విలసవిల్లి భీమ్ నగర్ దళిత గ్రామానికి సరైన రోడ్డు మార్గం లేక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటూనే ఉన్నారు.ఈ నేపథ్యంలో సర్పంచ్ గా బాధ్యతలు చేపట్టిన సలాది ఊర్మిళ దేవి దళిత గ్రామ ప్రజల ఇబ్బందులు దష్టిలో పెట్టుకుని సుమారు రూ.40 లక్షలతో సిసి రోడ్లను నిర్మించారు. దీంతో ఆ దళిత వాడ ప్రజల రోడ్డు కష్టాలు తీరాయి.దీనికి కృతజ్ఞతగా అంబేద్కర్ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని మంగళవారం ఆ గ్రామంలో సర్పంచ్ ఊర్మిళదేవి, వైసిపి గ్రామ కమిటీ అధ్యక్షుడు సలాది సతీష్ లను ఘనంగా సత్కరించారు. తమ రోడ్డు కష్టాలను తీర్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో దళిత నాయకులు వడ్డి గోపాలకృష్ణ, వజ్రపు లారెన్స్, మెట్టి శ్రీను, బళ్ల మల్లేశ్వరరావు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

పాఠశాలకు కంప్యూటర్, ప్రింటర్ బహూకరణ

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

స్థానిక సర్వారాయ జడ్‌పి ఉన్నత పాఠశాలకు పూర్వ విద్యార్థి మంగళవారం కంప్యూటర్, ప్రింటర్, యుపిఎస్ బాక్స్ బహూకరించారు. రిటైర్డ్ పశుసంవర్ధక శాఖ డైరెక్టర్ డాక్టర్ గుత్తుల సోమశేఖరం కపిలేశ్వరపురం ఉన్నత పాఠశాలలో 1975-76 10వ తరగతి బ్యాచ్‌కు చెందిన విద్యార్థి. ఆయన తల్లిదండ్రులైన గుత్తుల కృష్ణమూర్తి, సుబ్బలక్ష్మి, సోదరుడు శ్రీనివాస్ ల జ్ఞాపకార్థం సుమారు రూ.60 వేలు విలువ చేసే కంప్యూటర్ , ప్రింటర్, యుపిఎస్ బాక్స్‌ను హెచ్‌ఎం వంగాశ్రీనివాస్‌కు సోమశేఖరం దంపతులు అందజేశారు. పాఠశాలకు కంప్యూటర్ అవసరాన్ని హెచ్‌ఎం శ్రీనివాస్ సోమశేఖర దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించి వీటిని పాఠశాలకు బహూకరించారు. కార్యక్రమంలో ఎంఇఒ కె.తాతారావు, పశు వైద్యాధికారి వివి.రమణ మూర్తి, పాఠశాల హెచ్‌ఎం వంగా శ్రీనివాస్, ఎస్‌ఎంసి ఛైర్మన్ కొప్పిశెట్టి సతీష్, రిటైర్డ్ టీచర్ కుప్పాల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

అందజేస్తున్న డా.సోమశేఖరం

ల్యాబ్ నిర్మాణంలో ప్రమాణాలు పాటించాలి

ప్రజాశక్తి - ముమ్మిడివరం

పాఠశాలల్లో ఏర్పాటు చేస్తున్న పాల్(పర్సనల్ అడాప్టిమ్ లెర్నింగ్) ల్యాబ్ కేంద్రాలను నిర్దిష్ట ప్రమాణాలు పాటించి నిర్మాణాలు చేపట్టాలని పాల్ ల్యాబ్ డిస్ట్రిక్ట్ అధికారి కె నారాయణ రావు సూచించారు.మండలం లోని ఠానేలంక పంచాయతీ పరిధిలోని అంబేద్కర్ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో నూతనంగా నిర్మిస్తున్న పాల్ ల్యాబ్ కేంద్రాన్ని మంగళవారం సమగ్ర శిక్షా అకడమిక్ మానిటరింగ్ అధికారి పి.రాంబాబు తో కలిసి పాల్ ల్యాబ్ డిస్ట్రిక్ట్ నోడల్ అధికారి కె.నారాయణరావు తనిఖీ చేసి నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో జిల్లా వ్యాప్తంగా 32 ట్యాబ్స్‌తో పాల్ ల్యాబ్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ తనిఖీల్లో నిబంధనల ప్రకారమే పాల్ ల్యాబ్ ఏర్పాటు చేశారాపాల్ ల్యాబ్ కేంద్రం తరగతి గది ల్యాబ్‌కు అనువుగా ఉందా పాల్ ల్యాబ్ కేంద్రానికి ఎలక్ట్రిఫికేషన్ పనులు నాణ్యతా ప్రమాణాల మేరకు జారిగాయా వంటి అంశాలను పరిశీలించారు. త్వరలో జిల్లా టెక్నికల్ కమిటీ కూడా తనిఖీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లాలో ఇప్పటికే 31 పాఠశాలల్లో పాల్ ల్యాబ్ కేంద్రాలు ఉండగా, కొత్తగా బాలికల గురుకుల పాఠశాలలో ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. పాల్ ల్యాబ్ పనులు జరుగుతున్న విధానాన్ని ప్రిన్సిపాల్ టి.గంగాభవానీని అడిగి తెలుసుకున్నారు. ఈ తనిఖీల్లో పాల్ ల్యాబ్ కేంద్రం కోఆర్డినేటర్ అన్నపూర్ణ, ప్రిన్సిపల్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అనంతరం సైన్స్ ఎక్స్‌పోలో ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రిన్సిపల్ టి.గంగాభవాని ఆధ్వర్యంలో ఎఎంఒ రాంబాబు, మెడల్స్ ప్రశంసా డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్ చేతులు మీదుగా విద్యార్థినిలకు మెడల్స్, ప్రశంసాపత్రాలు అందజేశారు. సైన్స్ ఎక్స్‌పోలో పాఠశాలకు చెందిన బి.జాహ్నవి(గోల్డ్‌మెడల్), ఆర్.ధనుశ్రీ(సిల్వర్‌మెడల్), ఇ.అమూల్య (బ్రాంజ్‌మెడల్) లను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందజేస్తున్న పాల్ ల్యాబ్ డిస్ట్రిక్ట్ అధికారి కె నారాయణ

నేరాలు ఘోరాలు

మైనర్‌పై అత్యాచారం కేసులో వ్యక్తి అరెస్టు

ప్రజాశక్తి - చాగల్లు

చాగల్లు మండలం బ్రాహ్మణగూడెం గ్రామానికి చెందిన 15 ఏళ్ల బాలికపై అత్యాచారం చేసి గర్భవతిని చేసిన వ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారు. ఎస్ఐ కె.నరేంద్ర తెలిపిన వివరాల మేరకు బాధితురాలి తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామన్నారు. నిందితుడు శీలం సిద్ధార్థ చంద్ర(21)ను అరెస్టు చేశామన్నారు. నిందితుని రిమాండ్‌కు పంపినట్టు తెలిపారు.

యువతిని బెదిరించిన యువకునికి రిమాండ్

ప్రజాశక్తి - ఆలమూరు

ఒక అమ్మాయివి న్యూడ్ వీడియోలు సేకరించి బెదిరించిన యువకునికి ఆలమూరు సివిల్ కోర్టు మంగళవారం 14 రోజులు రిమాండ్ విధించింది. ఎస్ఐ ఎం.అశోక్ తెలిపిన వివరాలు ప్రకారం.. మండలంలోని చెముడులంకకి చెందిన ఒక అమ్మాయికు సుమారు ఏడాది క్రితం స్నాప్ చాట్ ద్వారా కర్నూలు జిల్లా కర్నూలు మండలం తటకనాపల్లికి చెందిన పైడిపోగు హరీష్ పరిచయమైయ్యారని తెలిపారు. వీరిద్దరూ ఫోన్ మాట్లాడుకున్నట్లు తెలిపారు. అప్పుడప్పుడూ ఇరువురు న్యూడ్ వీడియో కాల్స్ ద్వారా మాట్లాడుకున్నట్లు గాను, ఆ సమయంలో అమ్మాయికి తెలియకుండా కొన్ని స్క్రీన్ షాట్స్ హరీష్ తీసినట్లు తెలిపారు. కొంతకాలం అలా మాట్లాడుకున్న తర్వాత హరీష్ తనకు డబ్బులు కావాలని అమ్మాయిని డిమాండ్ చేయగా తన వద్ద లేవని చెప్పిందన్నారు. దీంతో హరీష్, ఆమెకు తెలియకుండా స్క్రీన్ షాట్స్ తీసిన న్యూడ్ ఫోటోలను ఫిర్యాది పేరు మీద మూడు కొత్త ఇంస్టాగ్రామ్ అకౌంట్ లను ఓపెన్ చేసి వాటిలో న్యూడ్ ఫొటోస్ లను పోస్ట్ చేసినట్లు తెలిపారు. ఈ మేరకు బాధిత యువతి ఫిర్యాదుపై ఎస్ఐ ఎం.అశోక్ కేసు నమోదు చేశారు. రావులపాలెం రూరల్ సిఐ సిహెచ్.విద్యాసాగర్ కేసు దర్యాప్తు చేసి హరీష్ ఆచూకీ కనుగొన్నారు. దీంతో హరీష్‌ను అరెస్టు చేసి ఆలమూరు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టుకు పంపారు. నిందితునికి జడ్జి 14 రోజుల రిమాండ్ విధించారని ఎస్ఐ తెలిపారు.

గాయపడిన యువకుని మృతి

ప్రజాశక్తి - ఆత్రేయపురం

మెట్లు దిగుతూ ప్రమాదవశాస్తూ జారిపడి గాయాల పాలైన యువకుడు చికిత్స పొందుతూ మతి రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రిలో మృతి చెందాడు. మంగళవారం పోలీసు వివరాలు ప్రకారం మండలంలోని పేరవరం గ్రామానికి చెందిన కోట లక్ష్మణరావు(30)కు కుమారుడు, కుమార్తె సంతానం. భార్య పిల్లలను కూలి పని పనిచేసుకుంటూ పోషించు కుంటున్నాడు ఈ నేపథ్యంలో ఈనెల 14న ఉదయం ఇంటి వద్ద మేడ మెట్లు దిగుతుండగా ప్రమాదవశాత్తు జారి పడటంతో బలమైన గాయాలు అయ్యాయి. వెంటనే అతనిని రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో మంగళవారం మృతి చెందాడు. ఆసుపత్రి నుంచి వచ్చిన సమాచారం మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాము తెలిపారు.

మద్దతు ధర ఇవ్వకపోతే చర్యలు : కలెక్టర్

ప్రజాశక్తి - కాకినాడ

రైతులు పండించిన పంటకు మద్దతు ధర చెల్లించకపోతే చర్యలు తప్పవని కలెక్టర్ షాన్‌మోహన్ సగిలి మంగళవారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. రైతుల పండించిన ధాన్యం ఆరబెట్టిన చోట గాని, కొనుగోలు కేంద్రంలో గాని టెక్నికల్ సిబ్బంది పరిశీలించి డేటా ఎంట్రీ ఆపరేటర్ ద్వారా ఆన్‌లైన్‌లో నమో దు చేసి వెహికల్ మూమెంట్ జిపిఎఫ్ ట్రాక్ చేసి మిల్లుకు పంపించడం జరుగుతుందని తెలి పారు. అట్లా చేసిన వారికి సరైన సమయంలో ఆన్‌లైన్‌లో రైతుల బ్యాంక్ అకౌంట్లో నగదు పడుతుందని, మద్దతు ధర లభిస్తుందన్నారు. పండించిన ధాన్యం నేరుగా మిల్లులకు అమ్మి తిరిగి ఆర్ఎస్‌కె లేదా పిపిసిలో సిబ్బందిని ఆన్‌లైన్‌లో చేయమని అడుగుతున్నారని అటు వంటి వారికి డబ్బులు సక్రమంగా పడవని గుర్తుంచుకోవాలన్నారు. రబీ 2024-25 రైతులు పండించిన ధాన్యాన్ని దళారులు, మధ్యవర్తులకు అమ్ముకుని మోసపోకుండా నాణ్యత ప్రమాణాలకు లోబడి ఉన్నా అన్ని రకాల ధాన్యానికి కనీస మద్దతు ధర పొందాలనే లక్ష్యంతో జిల్లాలో 225 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇప్పటికే 2,570.480 మెట్రిక్ టన్నుల ధాన్యంను 207 మంది రైతుల నుంచి కొనుగోలు చేయటం జరుగుతుందన్నారు. ధాన్యం సేకరణకు అవసరమగు గోను సంచులను, హమలీలను, రవాణా వాహనాలను వారిచే ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. రైతులకు 7337359375 వాట్సాప్ నెంబర్ ద్వార ఆర్ఎస్‌కెకి వెళ్ళనవసరం లేకుండా రైతే నేరుగా షెడ్యూలింగ్ చేసుకునే అవకాశం కల్పించడం జరిగిందన్నారు. రైతులు ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని సూచించారు.

సంపద తయారీ కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి - పెద్దాపురం

మండలంలోని రాయ భూపాలపట్నంలో నూతనంగా నిర్మించిన చెత్త నుంచి సంపద తయారీ సంపద కేంద్రాన్ని ఎంఎల్ఎ నిమ్మ కాయలు చినరాజప్ప, కుడా ఛైర్మన్ తుమ్మల బాబు ప్రారంభిం చారు. అనంతరం వారు కేంద్రం ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ, ప్రజారోగ్యం, పచ్చదనం పరిశుభ్రత వంటి అంశాలపై ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకోవాలన్నారు.

విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

ప్రజాశక్తి - యానాం

నియోజకవర్గంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులకు ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ మంగళవారం ఉచిత పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు మంచి ఉత్తీర్ణత సాధించి ఉన్నత శిఖరాలను అందుకోవాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. విద్యార్థులకు ఏ కష్టం వచ్చినా తమను సంప్రదించాలని కోరారు. త్వరలో అక్షయపాత్ర పథకం ప్రారంభిస్తామన్నారు. నాణ్యమైన మధ్యాహ్న భోజనం విద్యార్థులకు అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎడిపిసి కమిడి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక అగ్నిమాపక కేంద్రం ఎడిఎఫ్ఒ ఎం.శ్రీహరి జగన్నాథ్ ఆధ్వర్యంలో మంగళవారం అగ్ని ప్రమాదాల నివారణపై అగ్నిమాపక సిబ్బంది అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అగ్ని ప్రమాదాలు జరగకుండా తీసుకోవలసిన ముందస్తు జాగ్రత్తలను వివరించారు. అగ్ని ప్రమాదం జరిగినప్పుడు కంగారు పడకుండా మంటలను ఆర్పే పద్ధతులను వివరించారు. అనంతరం ఆర్‌టిసి కాంప్లెక్స్, సినిమా థియేటర్లు, ప్రముఖ కూడళ్లలో కరపత్రాలను పంపిణీ చేశారు. కొత్తపేట గుర్రాల సెంటర్‌లో మంటలను ఆర్పే పద్ధతులపై వాటర్ డెమో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కెవివి.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయ సిబ్బందికి శిక్షణ

ప్రజాశక్తి - గండేపల్లి

ప్రకృతి వ్యవసాయ సిబ్బందికి శిక్షణా కార్యక్రమం మంగళవారం స్థానిక వ్యవసాయ కార్యాలయంలో జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రాజెక్టు మేనేజర్ జె.ఇలియాజర్ మాట్లాడారు. పిఎండిఎస్ విధానంపై ఇస్తున్న శిక్షణను విఎఎలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఫ్రీ మాన్సన్ డ్రై సాయింగ్ విధానంలో రైతుకి ఆదాయం, భూమికి ఆరోగ్యంపై వివరించారు. 32 రకాల విత్తనాలు 10 కిలోల మోతాదులో రైతులకు ఇవ్వడం జరిగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో విఎఎస్, ఎఇఒ ఎన్ఎఫ్ఎ.నాయుడు, ఎం.టి భాస్కరరావు పాల్గొన్నారు.

ఎస్ఐ పేరుతో డబ్బు వసూళ్లకు యత్నం

ప్రజాశక్తి - గొల్లప్రోలు

ఎస్ఐ కుటుంబ సభ్యులకు ఆరోగ్యం బాగోలేదని ఆన్‌లైన్‌లో సొమ్ము పంపించాలని కొందరికి ఫోన్ చేసి అడుగుతున్నారని, ఇటువంటి ఫోన్లు వస్తే వెంటనే పోలీసులకు తెలపాలని ఎస్ఐ ఎన్.రామకృష్ణ తెలిపారు. కొంతమంది సైబర్ నేరగాళు ఎస్ఐ పేరుతో ఇలా మోసానికి పాల్పడుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని ఆయన తెలిపారు. బాధితుల తరపున సైబర్ క్రైమ్‌కు తెలిపినట్లు చెప్పారు. ఇంకా ఎవరైనా ఇలాంటి ఫోన్లు వస్తే సమాచారం తెలియజేయాలని ఆయన కోరారు.

17న మెగా వార్షికోత్సవం

ప్రజాశక్తి - కాకినాడ

ఈ నెల 17న అర్బన్ మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో స్థానిక రాజీవ్ గాంధీ మున్సిపల్ ఉన్నత పాఠశాల ఆవరణలో మెగా వార్షికోత్సవం నిర్వహిస్తున్నట్లు ఎంఇఒలు కెవిపి.సత్యనారాయణ, సిహెచ్.రవి తెలిపారు. మంగళవారం మెగా వార్షికోత్సవ కార్యక్రమంపై కమిటీ సభ్యులతో సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్బన్ పరిధిలోని పలు ప్రభుత్వ పాఠశాలలలో పాఠశాల వార్షికోత్సవ వేడుకలను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం 4 గంటలకు స్థానిక ఆనందభారతి ఉన్నత పాఠశాల ఆవరణలో మెగా వార్షికోత్సవం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ షాన్‌మోహన్ సగిలి, ఎంఎల్ఎలు వనమాడి కొండబాబు, పంతం నానాజీ, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొంటారని అన్నారు.

ఉత్తమ విద్యార్థులకు నగదు పురస్కారాలు

ప్రజాశక్తి - సామర్లకోట

ఇంటర్ ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను మంగళవారం జడ్‌పి బాలికోన్నత పాఠశాల ప్లస్ హెచ్ఎంలు, ఉపాధ్యాయులు, విద్యా కమిటీ సభ్యులు నగదు పురస్కారాలు అందించి అభినందించారు. హైస్కూల్ ప్లస్ స్థాపించిన రెండో సంవత్సరంలోనే అత్యంత మంచి ఫలితాలు సాధించి, విద్యార్థునులు విజయకేతనం ఎగరవేశారని హెచ్ఎం యు.మీనామాధురి అన్నారు. 70 శాతం ఉత్తీర్ణత శాతంతో జిల్లా స్థాయిలో సామర్లకోట బాలికోన్నత పాఠశాల ప్లస్ రెండో స్థానంలో నిలిచిందన్నారు. ఇంటర్లో నూతలపాటి శ్రీమాన్విత 848 /1000 సాధించి మొదటి స్థానంలో, సిహెచ్ శ్వేత 843/1000 మార్కులతో రెండో స్థానంలోనూ, టి.హరివర్షిని పూజ 800/1000 మార్కులతో 3వ స్థానంలోను నిలిచిందన్నారు. అలాగే ఎంపిసి గ్రూపు నుంచి బత్తుల ఝాన్సీ 779/1000 సాధించి మొదటి స్థానంలో నిలవగా, జవ్వాదుల అర్చన 692/1000 మార్కులతో రెండో స్థానంలో నిలిచారు. ఈ విద్యార్థునులకు హెచ్ఎం యు.మీనామాధురి ప్రథమ బహుమతిగా రూ.2 వేలు, 2, 3 స్థానాలకు రూ.1000 చొప్పున నగదు బహుమతులు అందజేశారు. అలాగే ఇంగ్లీష్, కెమిస్ట్రీ, ఫిజిక్స్ సబ్జెక్టు ఉపాధ్యాయులు రూ.1000లు చొప్పున విద్యార్థునులందరికీ ప్రోత్సాహకాలు అందజేశారు. ఈ ప్రోత్సాహలపై ఎస్ఎంసి ఛైర్మన్ పి.భవాని, వైస్ ఛైర్మన్ పి.లోవరాజు హర్షం వ్యక్తం చేశారు.

మరిడమ్మ ఆలయం వద్ద మజ్జిగ పంపిణీ

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక మరిడమ్మ ఆలయం వద్ద ఆలయ అసిస్టెంట్ కమిషనర్ కె.విజయలక్ష్మి ఆధ్వర్యంలో మంగళవారం మజ్జిగను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పూజారి ఐవి.ప్రసాద్‌శర్మ, వేద పండితులు ఎన్‌వి.అవధాని, సిబ్బంది పాల్గొన్నారు.

అంగన్‌వాడీ సెంటర్లకు ఫ్రిజ్‌లు అందజేస్తున్న గుమ్మిలేరు సర్పంచ్ రాంబాబు

అంగన్‌వాడీ కేంద్రాలకు ఫ్రిడ్జ్‌ల అందజేత

ప్రజాశక్తి - ఆలమూరు

మండలంలోని గుమ్మిలేరు సర్పంచ్ గుణ్ణం రాంబాబు స్థానిక రెండు అంగన్‌వాడీ కేంద్రాలకు మంగళవారం ఫ్రిజ్‌లు అందజేశారు. ఆయన సొంత నిధులు సుమారు రూ.40వేలతో ఫ్రిజ్ లను కొనుగోలు చేసిన తెలిపారు. ముఖ్యంగా వేసవి కాలాన్ని దష్టిలో పెట్టుకొని ప్రభుత్వం అందిస్తున్న పాలు, గుడ్లు, ఇతర సామగ్రిలను భద్రపరుచుకునేందుకు ఈ ఫ్రిజ్ లను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ వై.అరుంధతి, అంగన్‌వాడీలు, ఎఎన్ఎం, ఆశాలు, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

కందుకూరి పురస్కారానికి సినీనటి సరోజ ఎంపిక

ప్రజాశక్తి - రామచంద్రపురం

తెలుగు రంగస్థల దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం కళాకారులకు ప్రదానం చేసే విశిష్ట 'కందుకూరి పురస్కారానికి ప్రముఖ రంగస్థల, టీవీ, సినీ నటి ద్రాక్షారామ నాటక కళా పరిషత్ కార్యదర్శి వై. సరోజ (ద్రాక్షారామ సరోజ) ఎంపికయారు. ఈ విషయాన్ని ద్రాక్షారామ నాటక కళా పరిషత్ అధ్యక్షులు, హసన్‌బాద గ్రామ సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 16 న రంగస్థల దినోత్సవాన్ని పురస్కరించుకుని వై.సరోజకు ఈ అవార్డు ప్రదానం చేస్తారన్నారు. జిల్లాలో గల అనేక మంది రంగస్థల కళాకారులు, ద్రాక్షారామ పరిసర ప్రాంత కళాకారులు, నాటక కళా పరిషత్ ఉపాధ్యక్షులు వైవివి.సత్యనారాయణ, కోశాధికారి వేమవరపు రాంబాబు, సహాయ కార్యదర్శి అయినవిల్లి సతీష్ బాబు, నాటక కళా పరిషత్ గౌరవ అధ్యక్షులు డాక్టర్ చెలికాని స్టాలిన్ తదితరులు సరోజకు అభినందనలు తెలియజేశారు.

జాతీయ పవర్ లిఫ్టింగ్ పోటీలకు ఎంపిక

ప్రజాశక్తి - ముమ్మిడివరం

పవర్ లిఫ్టింగ్ పోటీలో రాష్ట్ర స్థాయిలో సత్తా చాటి జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావడంపై పలువురు హర్షం వ్యక్తం చేశారు. నగర పంచాయతీ పరిధికి చెందిన హెల్దీ లైఫ్ జిమ్ విద్యార్థులు ఇటీవల కృష్ణా జిల్లా గుడివాడ లో జరిగిన రాష్ట్ర స్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలో దొమ్మేటి వేణు సాగర్ 105 కేజీల సబ్ జూనియర్ విభాగంలో సిల్వర్ మెడల్, బెంచ్ ప్రెస్ లో బ్రాంజ్ మెడల్ సాధించి, మే19 నుంచి మహారాష్ట్ర (కొల్హాపూర్)లో జరిగే జాతీయ పవర్ లిఫ్టింగ్ పోటీలకు అర్హత సాధించారని కోచ్ వాసంశెట్టి నరేష్ తెలిపారు. అదేవిధంగా దున్న రామ్ చరణ్ దేవ్ 93 కేజీల సబ్ జూనియర్ విభాగంలోనూ, చిటికెన శ్రీనివాస్ కౌశిక్ 55 కేజీల విభాగంలో బ్రాంజ్ మెడల్స్ సాధించారన్నారు. విజేతలను మంగళవారం స్థానిక జిమ్‌లో కోచ్ నరేష్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. విజేతలను గోలకోటి దొరబాబు (చెయ్యేరు గున్నేపల్లి సర్పంచ్), డాక్టర్ విజయ్ కిరణ్, డాక్టర్ దుర్గాతేజాలు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సందీప్, వంశీ, కిషోర్, జిమ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పవర్ లిఫ్టంగ్‌లో కిరణ్‌కుమార్‌కు మెడల్

అమలాపురం: అమలాపురం నల్లవంతెన వద్ద గల జి కె ఫిట్నెస్ జిమ్ లో ఇటీవల 11, 12, 13తేదీలలో కష్ణా జిల్లా గుడివాడలో ఆంధ్రప్రదేశ్ పవర్ లిఫ్టింగ్ బెంచ్ ప్రెస్ ఛాంపియన్ షిప్‌లో జి కె ఫిట్నెస్ పవర్ లిఫ్టింగ్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా చీకురుమెల్లి కిరణ్ కుమార్ మాస్టర్ 74 కేజీల విభాగములో బెంచ్ ప్రెస్ 2వ స్థానం పవర్ లిఫ్టింగ్‌లో 3వ స్థానం సాధించాడు. ఈ సందర్భంగా జిమ్ సభ్యులు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డి.గోపికృష్ణ, డాక్టర్ కాంద్రేగుల శ్రీధర్, డాక్టర్ కడలి ప్రసాద్, డాక్టర్ శివ ఆశిష్,. ఎస్.మణికంఠ, డి..మణికంఠ, రమణ తదితరలు పాల్గొన్నారు.

బడి ఈడు పిల్లలను బడిలో చేర్చాలి

ప్రజాశక్తి - పెద్దాపురం

బడి ఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్చాలని ఎంఇఒ వైఆర్‌కె.చౌదరి అన్నారు. మండల పరిధిలోని కొండపల్లి గ్రామంలో ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలల్లో తమ పిల్లలను చేర్పించేలా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఇఒ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో సదుపాయాలు, సౌకర్యాలు, విద్యా బోధన, ప్రభుత్వం అందజేస్తున్న పథకాలపై ప్రజలకు వివరించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎంలు ఫణికుమార్, జిపిఎ.రాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అందజేస్తున్న ఉపాధ్యాయుడు వెంకటరమణ

పాఠశాలకు ప్రింటర్ బహూకరణ

ప్రజాశక్తి - ముమ్మిడివరం

ఉపాధ్యాయుడుమీసాల వెంకటరమణ భార్య జ్ఞాపకార్థం పాఠశాలకు ప్రింటర్ బహూకరించడం అభినందనీయం అని ముమ్మిడివరం జడ్‌పి బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బీర హనుమంత రావు పేర్కొన్నారు.నగర పంచాయతీ పరిధిలోని స్థానిక జెడ్ పి బాలుర ఉన్నత పాఠశాల నందు గతంలో సోషల్ స్కూల్ అసిస్టెంట్ గా పనిచేసిన బండారు రాజ్యలక్ష్మి జ్ఞాపకార్థం ఆమె భర్త మీసాల వెంకటరమణ మంగళవారం సుమారు రూ.పది వేలు విలువ చేసే ప్రింటర్‌ను పాఠశాల హెచ్ఎంకు అందజేశారు. ఈ సందర్భంగా హెచ్ఎం హనుమంత రావు మాట్లాడుతూ ఉపాధ్యాయుడైన వెంకట రమణ అయినవిల్లి మండలం గుణ్ణం మెరక ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పని చేస్తూ పాఠశాల విద్యార్థులకు అవసరమైన మెటీరియల్ ను అందించడానికి, ఉపయుక్తంగా ఉండేందుకు ప్రింటర్‌ను అందించడం ప్రశంసనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మిరియం బిబిఎస్. రాంబాబు, కె.రాజబాబు, బి.సుబ్బారావు, సిఆర్‌పిలు శ్రీనుబాబు, చంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

పినిపే కృష్ణమూర్తికి జాతీయ సేవా రత్న అవార్డు

ప్రజాశక్తి - అమలాపురం

కృష్ణమూర్తి కి అవార్డు ప్రదానం చేస్తున్న ప్రముఖులు

అంబేద్కర్ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత పినిపే కష్ణమూర్తి జాతీయ సేవా రత్న అవార్డు 2025కు ఎంపికైనారు. అంబేద్కర్ జయంతి ఉత్సవాలలో విశిష్ట సేవలు అందించినందుకు గాను ఆయనకు జాతీయ సేవా రత్న అవార్డు 2025 స్వర్ణ సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ వారు ఆయనను ఎంపికయ్యారు. ఈ అవార్డును స్వర్ణ సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ ఛైర్మన్ పి.స్వర్ణలత కొత్తపేట మండలం ఎంపిడిఒ నరేష్ కుమార్ చేతుల మీదుగా మంగళవారం ఈ ఆవార్డును అందుకున్నారు. అవార్డుతో పాటు ప్రశంసా పత్రం, జ్ఞాపిక తో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు స్నేహితులు తోటి ఉద్యోగులు ఆయనను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ ఉత్సవాలు జరుపుకోవడమే కాకుండా అంబేద్కర్ యొక్క భావ జాలాలను ఆకళింపు చేసుకుని అంబేద్కర్ బాటలో నడిచి సమాజంలో ఉన్న అసమానతలను తొలగించేందుకు అంతా కృషి చేయాలన్నారు.

ఎపి బ్రాహ్మణ సేవా సంఘం కార్యదర్శిగా వెంకటరమణమూర్తి

ప్రజాశక్తి - కొత్తపేట

ఎపి రాష్ట్ర బ్రాహ్మణ సేవా సంఘం సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి గా భాగవతుల వెంకట రమణ మూర్తి ప్రమాణ స్వీకరణ చేశారు. ఈ కార్యక్రమం ఏలూరులో మంగళవారం జరిగింది. రాష్ట్ర అధ్యక్షులుగా కోనూరు సతీష్ శర్మ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా హెచ్‌కె.మనోహరరావు, రాష్ట్ర కోశాధికారిగా పులిపాక ప్రసాద్, సంఘ అడ్వైజరీ కమిటీ ఛైర్మన్ గా సత్యవాడ దుర్గాప్రసాద్ తదితరులు ప్రమాణ స్వీకారం చేశారు. రాజమహేంద్రవరం నగర అధ్యక్షులు పుట్రేవు సూర్యవెంకటరావు ను కార్యవర్గం సన్మానించింది.

ద్రాక్షారామంలో భారీ వర్షం.. రోడ్లు జలమయం

ప్రజాశక్తి - రామచంద్రపురం

వేసవికాలంలో కురుస్తున్న అకాల వర్షాలు మంగళవారం కొనసాగాయి. మంగళవారం మధ్యాహ్నం నుండి కురిసిన భారీ వర్షం పలు రోడ్లు జలమయమయ్యాయి. ద్రాక్షారామం నుంచి శుక్రవారం పేట, దూళ సంత కు వెళ్లే రోడ్డు వర్షం నీటితో మునిగి పోయింది. ఇక్కడ డ్రెయినేజీ వ్యవస్థ సరిగా లేకపోవడం వర్షం నీరు అంతా రోడ్డుపైనే నిలిచిపోయింది. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు సామాన్యులు ఇక్కట్లకు గురయ్యారు. మరోవైపు ప్రయాణికులు ప్రయాణాలు కొనసాగించేందుకు వీలు లేక ఇక్కట్లకు గురయ్యారు.

భారీ వర్షానికి నీట మునిగిన ద్రాక్షారామం బియ్యం పేట రోడ్డు

వర్షాల కారణంగా వ్యాపార వాణిజ్య సంస్థలు మూతపడ్డాయి. మరో మూడు రోజులు వర్షాలు కురుస్తాయి అన్న సమాచారంతో రైతులు బెంబే లెత్తుతున్నారు.

కాంగ్రెస్ మండల అధ్యక్షునిగా దొమ్మేటి

ప్రజాశక్తి - అంబాజీపేట

మండల కాంగ్రెస్ అధ్యక్షునిగా దొమ్మేటి విజయ్ కుమార్‌ని నియమిస్తూ మంగళవారం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు కొండేటి చిట్టిబాబు నియామక పత్రం అందజేశారు.ఈ సందర్భంగా తన నియామకమునకు కషి చేసిన జిల్లా అధ్యక్షులు చిట్టిబాబు తదితరులకు ప్రత్యేక కతజ్ఞతలు తెలిపారు.. మండలంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పార్టీ బలోపేతానికి కషి చేస్తానన్నారు.

వంద రోజులు పని కల్పించాలి

ప్రజాశక్తి - కరప

తమ గ్రామానికి చెందిన కూలీలకు వంద రోజులు పని కల్పించాలని గొడ్డటిపాలెం కూలీలు కోరారు. మంగళవారం గొడ్డటిపాలెంలో సర్పంచ్ గోన అనూష అధ్యక్షతన గ్రామ సభ జరిగింది. ఈ సందర్భంగా పలువురు కూలీలు మాట్లాడుతూ గ్రామంలో ఉన్న 390 మంది కూలీలకు 100 రోజులు పని దినాలు కల్పించాలని కోరారు. గత ప్రభుత్వంలో జలజీవన్ మిషన్లో వేసిన కుళాయిలకు చిన్న సైజు పైపులు వేయడంతోపాటు, కొందరు మోటార్లతో నీటిని తోడుకోవడంతో తమకు నీరు రావడం లేదని ఫిర్యాదు చేశారు. ఈ సభలో పంచాయతీ సెక్రటరీ, సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

IN THE HON'BLE COURT OF THE SENIOR CIVIL JUDGE AT SRIKAKULAM.
O.S. 106/2023

BETWEEN
Sri. Mallipudi Amar Kumar @ Sada Amar Kumar ... Plaintiff
AND
1. **Sri. Satti Rama Reddy,**
2. **Sri. Namburi Venkata Ramanaraju,**
3. **Sri. Mylavarapu Anantha Naga Narasimha Srikanth**
4. **Sri. Nallamilli Venkata Reddy**

... Defendants

NOTICE

To,
Sri. Nallamilli Venkata Reddy S/o Atchireddy, Hindu, aged 73 years, residing at D.No.3-194, Hukumpeta, Rajhamundry-533107.
Please take notice that the above named plaintiff instituted above noted suit O.S.106/2023 against 4 defendants including you as 4th Defendant (proforma defendant) for Specific Performance of contract and the above suit is stands posted to 09-05-2025 for your appearance before Hon'ble Addl. Senior Civil Judge, at Srikakulam at 10.30 AM, either in person or any person authorized by you, failing which you will be set exparte and decided the above case in your absence in accordance with law.

B.K.SATYANARAYANA,Advocate
D.No.26-1-1(2), Chinagantyada, Gajuwaka, Visakhapatnam, Cell No.7780294278

లింక్ దస్తావేజు పోయినది

నా క్లయింటు డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, మండపేట మండలం, ద్వారపూడి గ్రామ కాపురస్తులు **దాసరి సత్యనారాయణ గారి కుమారుడు దాసరి చిరంజీవి గారు** ఇచ్చిన సంజాయిషీ ప్రకారం, నా క్లయింటు యొక్క ఈ దిగువ షెడ్యూల్ ఆస్తి గిఫ్ట్ డిడ్ ఒరిజినల్ **దస్తావేజు 1091/2025, Dt. 09-4-2025, SRO అనపర్తి, ద్వారా సంక్రమించిన అట్టి ఆస్తి యొక్క దాని ఒరిజినల్ లింకు దస్తావేజు నెం. 1630/1997, Dt. 1-12-1997,** అనపర్తి సబ్ రిజిష్టర్ వారి ఆఫీస్‌లో రిజిష్టర్ కాబడిన ఒరిజినల్ లింక్ దస్తావేజు నా క్లయింటు ది. 1-4-2025వ తేదీన అనపర్తి దేవీచౌక్ సెంటర్ నందు జిరాక్స్ నిమిత్తం వెళ్ళుచుండగా పడిపోయినది. ఎంత వెతికిన కనిపించలేదు. కనుక పై నెంబరు దస్తావేజు ఎవరికైన దొరికినను మరియు పైన తెలిపిన లింక్ దస్తావేజుపై ఏమైన అభ్యంతరములు ఉన్న ఎడల 7 రోజులలో ఈక్రింది అడ్రసుకు తెలియ పర్చవలసిందిగా కోరుతున్నాము

షెడ్యూలు

డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, మండపేట మండలం, అనపర్తి సబ్-రిజిస్ట్రారులో చేరిన, ద్వారపూడి గ్రామపంచాయతీ బోర్డు ఏరియాలో వున్న ద్వారపూడి గ్రామం తాలూకు గ్రామ కంఠం సర్వే నెం. 10/1, ఎసైన్‌మెంట్ నెం. 927, కొత్త డోరు నెం. 7-38, ఆర్‌సిసి డాబా ఇల్లుకు హద్దులు.
తూర్పు: అ. 20-8 లు రాజ వీధి.
పడమర: అ. 23-0 లు నా తాలూకు స్థలం.
ఉత్తరం: అ. 40-8 లు మట్ట సత్యనారాయణ గారి యిల్లు. **దక్షిణం:** 40-8 లు శరణదాసు వరలక్ష్మి గారి యిల్లు.
సదరు హద్దులు మధ్యస్థమైన 100 చ॥గ॥లు స్థలం.

టి.వి.వి.రమేష్‌బాబు
అడ్వకేట్,రాజాబాబు హాస్పటల్ వీధి, దానవాయిపేట రాజమండ్రి
సెల్: 96524 58888

వేలం ప్రకటన

మహారాజశ్రీ 1వ అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం
E.P. No. 58/2023
O.S. No. 692/2014

Between:
Kasireddy Ravi Babu,S/o of Padda Raju Hindu, aged 42 years, BusinessRAMPA YERRAMPALEM Gokavaram MandalE.G.Dt. ...DHR
And
1.Kondepudi Jyothi Raju,S/o of Kempu Raju (late)Hindu, aged 42 years, Head Master Lenora High School, GOKAVARAM, E.G.Dt.,
2.Kondepudi Chiranjeevi Raju S/o Kempu Raju (late)GOKAVARAM, E.G.Dt., Hindu, aged 36 years,D.No.1-34,AMPAYERRAMPALEM Gokavaram Mandal, E.G.Dt.,
3.Pathagolusu Baby Rani, Wife of Durga RaoHindu, aged 33 years, Seetharamnagar Beside Church KORUKONDA
4.Sidday Indira Rani,Wife of GopiHindu, aged 29 years, house wife D.NO.1-34,RAMPAYERRAMPALEM Gokavaram MandalE.G.Dt.,
...JDR'S

పై నెంబరు డిక్రీ బాకీ వసూలు నిమిత్తం జె.డి.ఆర్స్ తాలూకు ఈ దిగువ ఉదహరించిన షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని పై కోర్టు వారి సమక్షంలో **ది. 02-05-2025వ తేదీన ఉదయం గం॥ 10.30 ని॥ల** లగాయితు బహిరంగ వేలం జరుగును. కావలసిన వారు వచ్చి పాడుకొనవచ్చును. పాట షరతులు కోర్టు నజారత్ గారిని అడిగి తెలుసుకొనవచ్చును.

వేలం కాబడు ఆస్తి వివరములు

East Godavari District, Gokavaram Mandal, Korukonda Sub-Registry, Kothapalli Gram Panchayat, Kothapalli Village Zerioty wet land in R.S. No. 877, total extent Ac. 6-94 cents out of which an extent of Ac. 0-60 cents or 0.242 Hectares is within the following boundaries.
EAST: Land of Kondepudi Sundara Rao in this Number. **SOUTH:** Land of Budamuri Chellayya in this Number. **WEST:** Land of Kalthuri Sundara Rao. **NORTH:** Land of Mavuri Kamala Ratnamma.
With all easementary rights.

DHr విలువ : రూ.**6,00,000-00**
అమీనా విలువ : రూ.**20,00,000-00**
మార్కెట్ విలువ : రూ.**8,58,000-00**
JDr విలువ : ఇవ్వలేదు
(శ్రీ కోర్టు వారి అనుమతితో)

ఎ.శ్రీనివాసరావు అడ్వకేట్
డో.నెం.77-4-4, గాంధీపురం-3
రాజమండ్రి రాజమండ్రి
15-4-2025 సెల్: 9030469808

CHANGE OF NAME

I, BANDARU PERAMMA, S/o. Bandaru Satyanaarayana, D.No. 9-546, Konthamuru, Nukalamma Temple, Rajahmundry Rural, E.G.Distrct, A.P., PIN: 533102, I have changed my name from **BANDARU PARAMMA** (Old Name) to **BANDARU PERAMMA** (New Name). Hence forth Iam being called **BANDARU PERAMMA,** S/o. Satyanarayana, for all purpose.

CHANGE OF NAME

I, **DONTAMSETTI SANTOSHI KUMARI,** W/o. Venkata Raju, D.No. 80-22-15/6, Jayasree Gardens, 4th Street, Rajahmundry, E.G.Distrct, A.P., PIN: 533101, I have changed my name from DONTAMSETTI SANTHOSHI KUMARI (Old Name) to **DONTAMSETTI SANTOSHI KUMARI** (New Name). Hence forth Iam being called **DONTAMSETTI SANTOSHI KUMARI,** W/o. Venkata Raju, for all purpose.

మహారాజశ్రీ 4వ అదనపు జిల్లా జడ్జివారి కోర్ట్ మరియు ఎస్.సి., ఎస్.టి జడ్జివారి కోర్టు, విజయనగరంలో
MVOP. 91/2024

Katakana Balu Mahendra. ....Petitioner
Vs.
Sri. Boddu Krishna Suryanarayana and others. ......Respondents

To
R.6 Smt. Panasa Srilatha, W/o late Ganesh, aged about 40 years, Hindu, # 27-4-31/1, Gangumalla vari Veedhi, Ramachandrapuram, East Godavari Dist.

పై నంబరు గల పిటిషన్‌లో పిటిషనర్ మీపైని మరియు యితరులపై, పైన పేర్కొన్న కోర్టులో ప్రమాద భీమా పరిహారమునకై పిటిషన్ దాఖలు చేయగా, అందు మీకు ఎన్ని పర్యాయములు కోర్టు నుండి సమనులు పంపినప్పటికినీ మీరు ఉద్దేశ్యపూర్వకముగా తీసుకొనక పోవడం వలన, శ్రీ కోర్టువారు ఈ పత్రికా ముఖముగా మీకు సమనులు పంపుటకై ఆదేశించి, మీ హాజరుకై సదరు పిటిషన్ ను తే.01.05.2025 నాటికి వాయిదా వేసియున్నారు. కావున **తే.01.05.2025దీ ఉదయం గం.10-30**లకు మీరు స్వయముగా గాని, లేక మీ వకీలుద్వారా గాని శ్రీ కోర్టు వారి యెదుట హాజరై మీ వాదనను వినిపించుకొనవలెను. లేనియెడల లభ్యమగు రికార్డుల మూలముగా మీ పరోక్షములో తీర్మానము చేయబడునని తెలియజేయడమైనది.
(శ్రీ కోర్టు వారి ఆదేశములతో ప్రచురించడమైనది)

ఎస్.ఎస్.ఎస్.వి. రామచంద్ర రావు
ఎస్.ఎల్.ఎమ్. సువర్చల ప్రభ,
పిటిషనర్ తరపు న్యాయవాదులు
బొందెల గూడెం, విజయనగరం-535002.
(Cell No. 9441713544)